కొత్త దారులు-1

# నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్



నవతెలంగాణ
పబ్లిషింగ్ హౌస్

కె.బి.గోపాలం



# 1

# కొత్త దారులు

**న**డక తెలిసివాళ్లందరూ నడుస్తారు. నడిచేవాళ్లందరూ దారి వెదుకుతారు. కనబడిన దారి వెంట గమ్యం తెలిసినా, తెలియకున్నా, ముందుకే అనుకుని నడుస్తారు. కొన్నిసార్లు ఈ నడక తెలియ కుండానే సాగుతుంది. అంటే అది అలవాటయిన దారికింద లెక్క. మతిమరుపు మనిషి అయితే తప్ప, ఎవరూ తమ ఇంటికి దారి వెతుక్కోనవసరం లేదు. మేతకు వెళ్లిన పశువులు సాయంత్రం బుర్ర కిందకు వేసుకుని బద్ధకంగా నడుస్తూ వచ్చి తమ చోటికి చేరుకుంటాయి. ఆలోచనలేని మనుషులు అదే పద్ధతిలో అనుకోకుండానే తమ చోటికి వచ్చి చేరుకుంటారు.

కొంతమంది మనుషులు మాత్రం కొత్త దారులను వెతుకుతూ, కొత్త ప్రదేశాలకు చేరుకుంటారు. వారి వెంట మరెవరయినా నడిస్తే, అక్కడ దారి ఏర్పడుతుంది. కొన్ని సందర్భాలలో మాత్రం ఈ దారి వెదకడం ఒక్కరివల్ల కాదు.

ఇప్పుడు మనం ఒక గొప్ప మనిషి గురించి కొన్ని ముచ్చట్లు తెలుసుకోబోతున్నాం. వెళ్లే చోట ఎలాగుంటుందో తెలియదు. ఏమవుతుందో తెలియదు. అసలు తిరిగి వస్తామా తెలియదు. అటువంటి ఒక ప్రయాణానికి కూడా నేనున్నానంటూ బయలు దేరిన ఒక సాహసి, ఒక పిపాసి గురించిన కథ ఇది. అతను బయలుదేరి వెళ్లిన చోటు ఈ భూమి మీదిది కాదు. ఏకంగా చంద్రుని మీద ఉంది. అతనితోబాటు ఆ ప్రయాణంలో మరో ఇద్దరు ఉన్నారు. అయినా, నాయకుడు మాత్రం ఆర్మ్‌స్ట్రాంగ్ అనే ఇతను మాత్రమే! ఆయన వేసిన ఒక చిన్న అడుగును మానవాళి గమనంలోనే మహత్తరమయిన అంశంగా ఆయనతోబాటు అందరూ వర్ణించారు.

• • •

అది 1969 సంవత్సరం. జూన్ మాసం 16వ తేదీ. మన దేశంలో అది సాయంత్రం. అమెరికాలో మాత్రం ఉదయం తొమ్మిది గంటలు కాలేదు. అక్కడ కూడా అది వేసవి కాలమే. ఎండలు మండుతున్నా సరే, ఫ్లోరిడా రాష్ట్రంలో ఉన్న కేప్ కెనెడీ ప్రాంతంలో లక్షల మంది గుమిగూడుతున్నారు. ఆ రోజున ఒక అద్భుతం జరగనుంది. మనుషులు బయలుదేరి అంతరిక్షంలో ప్రయాణించి, చంద్రుని చేరుకునే ప్రయత్నం చేస్తారు. రాకెట్ లాంచింగ్ స్టేషన్‌కు అన్ని వేపులా రోడ్ల మీద కూడా కార్లు బారులు తీరి ఉన్నాయి. వాటిలోని జనమంతా బయటకు వచ్చి ఆకాశం కేసి





3

# నిజం విమానాలు

నీల్ పెరుగుతున్నాడు. విమానాల మీద ఉన్న అతని ఆసక్తి అంతకన్నా పెరుగుతున్నది. పోర్ట్ కొనేటా అనే చిన్న విమానాశ్రయం వాళ్లున్న చోటికి దగ్గరలోనే ఉండేది (ఇప్పుడు ఆ విమానాశ్రయం పేరు వాపకొనేటా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఎయిర్‌పోర్ట్, అంటే నమ్మగలరా?) కుర్రవాడు గానే నీల్ విమానాలను నడపడం నేర్చుకునే ప్రయత్నంలో పడ్డాడు. అందుకోసం అతను చిన్న చిన్న పార్ట్ టైమ్ ఉద్యోగాలు కూడా చేశాడు. మనిషి పట్టుదల అతనితో ఏమయినా చేయిస్తుంది. ఫ్లయింగ్ క్లాసెస్ కోసం డబ్బులు సంపాదించాలని నీల్ స్మశానంలో గడ్డి చెక్కాడు. ఆ తరువాత ఒక బేకరీలో రొట్టెలు తయారుచేసే పనిలో కుదిరాడు. అక్కడ ఒక రాత్రి 1,300 రొట్టెలు తయారయ్యేవట! ఇంతకూ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌కు ఆ బేకరీలో ఉద్యోగం ఎందుకు దొరికిందో ఊహించగలరా? అప్పటికి తానింకా కుర్రవాడు. బ్రెడ్ కోసం పిండి కలిపే మెకానికల్ మిక్సర్ మిషన్ లోపలికి దూరి దాన్ని శుభ్రపరచడం



ఇతను ఒక్కడికే వీలయ్యేది. మొత్తానికి పదిహేను సంవత్సరాల వయసు వచ్చేసరికి నీల్, పైలట్‌గా లైసెన్స్ సంపా యించుకున్నాడు. అంటే, విమానాన్ని ఎగిరించడం ఎట్లాగో తెలుసు. కానీ, ఆ పనిచేయడం కుదరదు. ఎందుకో చెప్పండి చూద్దాం. అతనికి ఇంకా వయసు 15 మాత్రమే ! అంటే, విమానాలను నడిపించడానికి కొంతకాలం వేచి ఉండక తప్పదు.

నీల్ వాళ్ల బడి ఇంటికి చాలా దగ్గరలోనే ఉండేది. నీల్ మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు. అట్లాగని క్లాస్ ఫస్ట్ మాత్రం కాదు. మంచి మార్కులే వచ్చేవి. అమ్మకు లాగే నీల్‌కు సంగీతంలో ఆసక్తి ఉంది. మిసిసిపీ మూన్‌షైనర్స్ అనే జాజ్ బ్యాండ్‌లో నీల్ హార్న్ వాయించేవాడు.

నీల్‌కు మొదటినుంచి పుస్తకాలు చదవడం చాలా ఇష్టం. ఎలిమెంటరీ స్కూల్లో ఉండగానే వంద పుస్తకాలు చదివాడని వాళ్ల అమ్మ గర్వంగా చెప్పేది. హైస్కూల్‌కు చేరిన తరువాత సైన్సు, లెక్కలు నీల్‌కు అభిమాన విషయాలయ్యాయి. తాను కాలేజీ చదువులు కూడా చదవాలని నీల్‌కు కోరిక. అక్కడ విమానాల గురించి మరింత తెలుసుకునే అవకాశం ఉంటుందని అతను నమ్మాడు.

నీల్ వాళ్లు మరీ బీదవాళ్లేమీ కాదు. అలాగని ధనవంతులూ కాదు. వాళ్లకు సొంత యిల్లు ఉండేది. కారు కూడా ఉండేది. తిండికి ఏమాత్రం లోటు లేదు. అయినా, కాలేజీ



# 5

# అంతరిక్షంలో...

**యు**నైటెడ్ స్టేట్స్‌వారి అంతరిక్ష యాత్రా కార్యక్రమాలు 1950 తరువాత మొదలయ్యాయి. అంతకు 50ఏళ్ల ముందు అంటే, 1903లో రైట్ సోదరులు, నార్త్ కారొలీనాలోని కిటీ హాక్‌లో మొదటిసారిగా విమానాన్ని ఎగిరించిన సంగతి మనం ఇంతకుముందే తెలుసుకున్నాము.

50 ఏళ్లు గడిచేసరికి విమాన ప్రయాణాలు మామూలుగా మారిపోయాయి. రెండవ ప్రపంచయుద్ధం తరువాత, రకరకాల కొత్త విమానాలను నిర్మించసాగారు. వాటిలో జెట్ లాంటి కొత్త ఇంజన్‌లను వాడసాగారు. విమానాలు కదిలే వేగం, ఎత్తులు కూడా రాను రాను పెరగసాగాయి. ఆ తరువాత అంతరిక్షంలోకి దూసుకు పోగల రాకెట్లుకూడా వచ్చేశాయి. 1955లో అమెరికన్ ప్రభుత్వం వారు కొన్ని నిర్ణయాలు చేశారు. కృత్రిమ



ఉపగ్రహాలను, అంటే మనుషులు ఎవరూ లేకుండానే అంతరిక్షంలోకి వెళ్లగల యంత్ర నిర్మాణాలను పంపించాలని నిర్ణయించారు. ఈ యంత్రాలు కొంత ఎత్తులో ఉండి భూమి చుట్టూ తిరుగుతాయి. వాటివల్ల రకరకాల ఉపయోగాలు ఉంటాయి.

ఈ ఆలోచనలు ఇలాసాగుతుండగానే 1957, అక్టోబర్ 4న ఒక సంచలనాత్మక వార్త వచ్చేసింది. సోవియెట్ పరిశోధకులు స్పుత్నిక్-1 అనే ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించారు. ఆ నిర్మాణం ఒక పెద్ద బంతిలాంటిది. బరువు వంద కిలోల లోపలే ఉంటుంది. అది వంద నిమిషాల కన్నా తక్కువ కాలంలోనే భూమి చుట్టూ ఒక ప్రదక్షిణం చేయ గలుగుతుంది.

అంటే, అంతరిక్ష యుగం మొదలయిందని అర్థం. రష్యా తన కార్యక్రమాన్ని రహస్యంగా సాగించి, ముందు కదిలింది. ఇక అమెరికా పోటీగా తానూ సాగుతుందన్న విషయంలో అనుమానమే లేదు. ఇద్దరికీ గమ్యం చంద్రగోళం! ఇద్దరిలో ఎవరు ముందు ఆ గోళం మీద దిగుతారన్నది అప్పటి ప్రశ్న!

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సోవియెట్ యూనియన్ ఒకవేపు, యునైటెడ్ స్టేట్స్ మరొక వేపు ప్రపంచం మీద అధికారం సంపాయించుకునే ప్రయత్నంలో పడ్డాయి. సూపర్ పవర్ దేశాలుగా అందరూ వాటి గురించి చెప్పుకోసాగారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Neil+Armstrong**

* * *